


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం 22 జూన్ 2025 7 పేజీలు




## క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష**



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వైద్యారోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష జరిపారు. క్షయ, హెచ్ఐవీ నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకుని, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో పాటు క్షయ వంటి వ్యాధులను నివారించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామగ్రామాన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్షయ, హెచ్ఐవీ వ్యాధుల నిర్ధారణ కోసం విరివిగా శాంపిల్స్ సేకరించాలని సూచించారు. టీ.బీ సోకినట్లు నిర్ధారణ అయిన వారు క్రమం తప్పకుండా మందులు వాడేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం టీ.బీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీ.బీ నియంత్రణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టి, నిజామాబాద్ ను టీ.బీ (మిగతా 2లో)

## బెల్ట్ షాపు నడుపుతూ.. మద్యం దందా..

**సూర్య రాజంపేట**



పచ్చని గ్రామాలలో మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తూ గ్రామస్తులు తీర్మానాలు తీసుకుంటున్నప్పటికీ, కొంతమంది మాత్రం చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమ మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నారు. మద్యాన్ని విక్రయించిన వారికి రూ. 1 లక్ష జరిమానా, ఏడుసార్లు చెప్పుదెబ్బల శిక్ష విధించాలనే తీర్మానాలు ఉన్నా, కొందరు అ ప్రహితంగా ఆ మద్య వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. కొండాపూర్, గుండారం గ్రామాల్లో మద్య నిషేధం అమలులో ఉండగా, రెండు గ్రామాల మధ్య ఉన్న ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఓ వ్యక్తి బెల్ట్ షాపు నడుపుతూ మద్యం విక్రయిస్తున్నాడు. ఈ నిషేధాన్ని తనకు లాభంగా మలుచు కుంటూ, పక్క గ్రామాల నుండి మద్యం కొనడానికి వస్తున్నవారికి సరఫరా చేస్తు న్నాడు. స్థానికంగా ఈ వ్యవహారం గురించి అధికారులకు సమాచారం ఉన్న ప్పటికీ, వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఈ అక్రమ కార్యకలాపాన్ని అరికట్టాలని, మద్య వ్యాపారాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. గ్రామాల్లో ఆరోగ్యకరమైన, శాంతియుత వాతావరణం నెలకొనాలంటే మద్యంపై పూర్తి నియంత్రణ అవసరమని స్థానికులు స్పష్టం చేస్తున్నారు..



## ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలి

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**సూర్య మోపాల్**



ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. నగరంలోని అర్మూర్ రోడ్డులో గల శ్రీ రామ గార్డెన్లో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ వారి ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలీస్ కమిషనర్ పీ. సాయి చైతన్య హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన జీవితంలో ఒక భాగంగా యోగ ఉండాలని ఆయన సూచించారు. శారీరక మానసిక (మిగతా 2లో)

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య లింగంపేట్** 2లో




## సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



డా|| ఏ.కిషన్ పి.యం.పి
సాయి ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్
సెల్ నం: 98493 78100



అడ్రస్
వర్ని ఎక్స్ రోడ్, రేణుక నగర్, నిజామాబాద్



ఈ. పద్మజ దేవి
అన్నపూర్ణ ఫార్మసి
సెల్ నం: 93816 48698



## సూర్య దినపత్రికకు 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



కె.నర్సింహారెడ్డి
అధ్యక్షులు
PACS అచ్చంపేట్
నిజాంసాగర్ మండలం
జిల్లా కామారెడ్డి

నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పొంది ప్రజాదరణ పొందుతున్న నేటి దినపత్రిక సూర్యకు

19వ వార్షికోత్సవ

శుభాకాంక్షలు



S.సంగమేశ్వర్ గౌడ్
కార్యదర్శి
PACS అచ్చంపేట్
నిజాంసాగర్ మండలం
జిల్లా కామారెడ్డి

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలి

## - నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలి - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసేలా ప్రోత్సహించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసుకుని, నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కార్యోన్ముఖులను చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఏ.ఈలు, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల



నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, మండల ప్రత్యేక అధికారులు, సూపర్వైజరీ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని, నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ఆయా దశలను బట్టి వెంటదివెంట వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్థిక పరిస్థితి సహకరించని లబ్దిదారులు ఉంటే, అవకాశం ఉన్న చోట మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ కింద వారికి లక్ష రూపాయల వరకు రుణం ఇప్పించి, బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. పైలెట్ గ్రామాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, మార్కింగ్ చేసిన ప్రతి ఇల్లు పునాది, గోడలు, రూఫ్ లెవెల్ దశలను దాటుకుని పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరుపుకునేలా లబ్దిదారులకు తోడ్పాటును అందించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇసుక కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అటవీ సంబంధిత ఇబ్బందులను అధిగమించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా కృషి చేయాలని అధికారులకు హితవు పలికారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని సూచించారు. కాగా, వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేలా ఆయా శాఖల వారీగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధం అయి ఉండాలని కలెక్టర్ సూచించారు. మొక్కల పంపిణీకి నర్సరీలను సమాయత్తం చేయాలని, లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా అనువైన ప్రదేశాలను గుర్తిస్తూ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఆయా పథకాలు, కార్యక్రమాలు జిల్లాలో సమర్ధవంతంగా అమలయ్యేలా అంకిత భావంతో కృషి చేయాలని, సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ శాఖ అధికారి నివర్తి, ఈ.డీఎం కార్తీక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవితంలో యోగాను భాగస్వామ్యం చేయండి

## - ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి - ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి** మానవ జీవితంలో యోగ సర్వరోగ నివారిణి యోగా ధ్యానం చేయడం వల్ల మనిషి రోగాల బారిన పడకుండా ఉంటాడని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం రోజున11 అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కామారెడ్డి యోగ భవన్ కు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పై విధంగా మాట్లాడారు. కృషి పట్టుదలతో మనిషి ఎదగాలని ఎదిగేంతవరకు హేళన చేసిన ఎదిగిన తర్వాత అందరూ ఆశ్చర్యపోతారని కామారెడ్డిలో ఇంత సుందరంగా యోగ భవన నిర్మాణం చేసుకోవడం చాలా గొప్ప విషయమే అన్నారు. యోగ ధ్యానం మనిషి యొక్క విచక్షణ నడవడిక సత్ప్రవర్తన కు మార్గాలని ఇంత పెద్ద ఎత్తున యోగా సభ్యులు హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఏడాది యోగ దినోత్సవాన్ని ఇందిరా గాంధీ స్టేడియం లో ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున యోగా సభ్యులతో ప్రజలకు కనువిప్పు అయ్యే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిద్దామని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా యోగ ను విస్తృతంగా ప్రచారం చేసి పల్లె పల్లెల్లో యోగా నేర్పుకునే విధంగా యువకులను విద్యార్థి విద్యార్థులను సన్నద్ధం చేయవలసిన అవసరం బాధ్యత



ఎంతైనా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే సంవత్సరం ఒక నెల రోజులు యోగ వార్షికోత్సవ దినోత్సవాలుగా ప్రకటించి పల్లె పల్లెల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించి 12వ వార్షికోత్సవాన్ని ఇందిరాగాంధీ స్టేడియంలో పెద్ద ఎత్తున నిర్వహించుకుందామని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలిపారు. భారతీయులు ఎంతగానో గౌరవించే యోగాను పట్టణంలో పల్లెల్లో విస్తృతమైన ఆదరణ పొందుతుందని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు గద్దం రామ్ రెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలో 16 యోగ కేంద్రాలు నడుస్తున్నాయని ఈ కేంద్రాల్లో యోగా సాధన చేయాలనుకునేవారు ఉచితంగానే యోగ నేర్పించడం జరుగుతుందని చెప్పారు. మహిళలు కూడా ఎంతో ఉత్సవంగా యోగా నేర్చుకుంటున్నారని అసిస్టెంట్ యోగ టీచర్లు కూడా ఉన్నారని, యోగ నేర్చుకోవడానికి మహిళలు ఉత్సవం చూపితే మహిళా యోగ టీచర్లను నియమించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. కామారెడ్డి పట్టణంలో వార్డుకు ఒక యోగ సెంటర్ ఏర్పాటు చేయాలని లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా యోగా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యోగ నేర్పించడానికి సుమారు 160 మంది అసిస్టెంట్ యోగ టీచర్లుగా గుర్తింపు పొంది ఉన్నారని చెప్పారు. యోగ అభ్యాసకులు ఉత్సవంతో సాధన నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తే అక్కడికి అసిస్టెంట్ యోగా టీచర్లను పంపించి యోగా నేర్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రూపాయి ఖర్చు కాకుండా ఆరోగ్యాన్ని అదుపులో ఉంచే యోగా ధ్యానం పట్ల ప్రజలు ఆకర్షితులై యోగా సాధన కోసం యోగా కేంద్రాలకు తరలి రావాలని కోరారు. అసిస్టెంట్ యోగా టీచర్ గా ఉత్తీర్ణత వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా గురువులు బాస రఘుకుమార్, అంతి రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య, అద్లూరు మాజీ సర్పంచ్ సిద్ధ గౌడ్, ఉపాధ్యాయులు గురు చరణ్, సుదర్శన్, మహిళా యోగ ఉపాధ్యాయులు హిమబిందు, కరుణ శ్రీ పెద్ద మొత్తంలో యోగా సభ్యులు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## యోగా ప్రపంచానికి ఆధ్యాత్మిక వారసత్వం

**సూర్య రాజంపేట**

రాజంపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సావుసాని సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాజంపేట మండల కేంద్రంలో పెద్దమ్మ గుడి ఆలయం వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.భారతీయ సనాతన ధర్మం ప్రపంచానికి అందించిన అపురూప కానుక యోగ.యోగ ద్వారా మనస్సు శరీరాన్ని ఏకం చేస్తుందని. శారీరక దృఢత్వాన్ని, మానసిక శాంతిని ఆత్మశుద్ధిని చేస్తుందని,యోగ అనేక రుగ్మతలను తొలగిస్తుందని, యోగాను ప్రతిరోజు కార్యక్రమం లాగానే అలవర్చుకోవాలని తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోడీ యోగాను విశ్వవ్యాప్తం చేసి నేడు దాదాపు



190 పైగా ప్రపంచ దేశాలు యోగాను అనుసరిస్తున్నాయి అన్నారు. చైనా అమెరికా జపాన్ వంటి దేశాలు తమ పాఠశాలల్లో యోగాను ప్రవేశపెట్టాయన్నారువన్ ఎర్త్ వన్ హెల్త్, ప్రపంచ శాంతిని ప్రపంచం మొత్తం ఆరోగ్యంగా ఉండాలని కోరుకునేది భారత దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ దేవి రెడ్డి గంగారెడ్డి మాజీ మండల అధ్యక్షులు పిట్ల శీను. బిజెపి గ్రామ అధ్యక్షులు రాము. సంతోష్ కుమార్ . నాగరాజు. సీనియర్ నాయకులు కమ్మరి నాగరాజు.సంజీవ్ కార్యకర్తలు పాల్గొన్నారు .

## క్షయ వ్యాధి నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు. వైద్య పరీక్షలలో పాజిటివ్ వచ్చిన వారికి చికిత్సలు అందించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు, సన్నిహితంగా మెలిగిన వారికి కూడా పరీక్షలు జరపాలని, తద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలవుతుందని అన్నారు. ప్రతి రోజు కనీసం రెండు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, శాంపిల్స్ సేకరణ జరపాలని ఆదేశించారు. ముఖ్యంగా క్షయ వ్యాధి సోకేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. శాంపిల్స్ సేకరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత గడువు లోపు లక్ష్యానికి మించి శాంపిల్స్ సేకరించేలా ఒక్కో ఆరోగ్య కేంద్రం వారీగా లక్ష్యాలు విధిస్తూ, వాటిని పూర్తి చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి, హెచ్ఐవీ నియంత్రణ కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, సాధించిన ప్రగతిని వివరిస్తూ సమగ్ర నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దేవి నాగేశ్వరీ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య పరి రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. యోగ అనేది శారీరక దృఢత్వానికి మనసు ప్రశాంతతకు చాలా ఉపయోగకరమైనదని, యువత డ్రగ్స్ వాడకం తగ్గించాలని తెలియ జేశారు.జూన్ 26 తేదీన "యాంటీ డ్రగ్స్ డే " ఇదే నెలలో 21తేదీన యోగ రావడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ బస్వా రెడ్డి, అదనపు పోలీస్ కమిషనర్ ఏఆర్. రాంచేందర్ రావు, నిజమాబాద్ ఏసీపీ. రాజా వెంకట్ రెడ్డి. అర్బన్ ఎమ్మెల్యే దానిపాల్ సూర్య నారాయణ, జిల్లా వ్యాప్తంగా యువజన సంఘాలు, విద్యార్థులు, వ్యాయమ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, క్రీడాకారులు, యోగ గురువులు సంగీత, డాక్టర్ తిరుపతి రావు, గంగాధర్, ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు, రాంచంధర్, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య లింగంపేట్**



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.ఆయన శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని లింగంపేట మండల కేంద్రంలోని నాగన్న గారి మెట్ల బావి దగ్గర యోగ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు వేసిన కఠిన తంమైన యోగాసనాలు తిలకించి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు రోజువారి అలవాటులో ఈ యోగాను చేర్చుకోవాలని అన్నారు.దీనివల్ల ప్రతి ఒక్కరు శారీరకంగానే కాకుండా మానసికంగా రోజంతా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్,డిపిఓ, మురళి,డీఎల్పిఓ సురేందర్,డిఎంహెచ్వో చంద్రశేఖర్, ఎంపీడీవో నరేష్,తహసీల్దార్ సురేష్, ఎంపీఓ మలహరి,యోగ ఇన్స్పెక్టర్ రామిరెడ్డి, ఎంఈఓ షౌకత్ అలి,ఏపిఎం చామంతుల శ్రీనివాస్,కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు

**సూర్య బాన్సువాడ రూరల్**



రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని హైదరాబాద్ సోమాజిగూడ లోని ఆయన నివాస గృహంలో బాన్సువాడ అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నర్సింలు, డివిజన్ అధ్యక్షుడు దేశాయిపేట్ ప్రశాంత్ కుమార్, మాజీ సర్పంచ్ సాయిలు, డివిజన్ నాయకులు మన్నె నాగ భూషణం, హన్మాజీపేట్ సాయిలు, దొనకంటి వినోద్ కుమార్, పరిమళ సాయిలు, బయ్యని కృష్ణ పాల్గొన్నారు.

# జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**- జిల్లా వైద్య అధికారి చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈవో డాక్టర్ రాధిక మేడం యువ డాక్టర్ శిరీష మాస్ మీడియా అధికారి వేణుగోపాల్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధికా రాణి యోగాసనాలు యోగాసనాల గురించి సిబ్బందికి చూపిస్తూ సిబ్బంది చేత చేయించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ యోగా అనే రెండు అక్షరాలు ఇప్పుడు



ప్రపంచానికి అద్భుతంగా కనబడుతున్నాయని ఎందుకంటే యోగాలో కనిపించినంత భిన్నత్వం ఈ మధ్యకాలంలో మీరే అంశంలోను కనిపించదు విన్నత్వం ఈ మధ్యకాలంలో మరి అంశములను కనిపించదు యోగా దీనికే కలగా తెరపిగా వైద్యంగా ఫిట్నెస్ గా ప్రక్రియగా ఆధ్యాత్మిక సాధనగా భక్తిగా వ్యాయామముగా ఆరోగ్య సాధనంగా ఇలా విభిన్న విధానాలుగా వినియోగిస్తున్నారు యోగ అంటే జీవాత్మ పరమాత్మల కలయిక తో యోగాతో మానసిక ఒత్తిడి జీవనశైలిలో మార్పులు ఆరోగ్యానికి దూరం చేసే ప్రక్రియగా భావించాలి అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది పాల్గొని సుమారు గంటపాటు యోగాసనాలు చేశారని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర రావు తెలిపారు.

## యోగా చేయడం వలన మానసిక ఆరోగ్యం, జ్ఞాపకశక్తి పెరుగుతుంది

**- శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ సాయి కృష్ణ**

**సూర్య కొంపల్లి**

ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుందని కొంపెల్లి k5 బ్రాంచ్




స్కూల్ ప్రిన్సిపాల్ సాయి కృష్ణ తెలిపారు.జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం. సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 బ్రాంచ్ ప్రిన్సిపాల్ సాయికృష్ణగారు విద్యార్థులందరికి యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఆరోగ్యం. మెరుగవుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని, జ్ఞాపకశక్తి మెరుగై మెదడు చురుగ్గా పనిచేస్తుందని. తెలియజేసారు. విద్యార్థులకు విద్యతో పాటు యోగా ఆసనాలపై శిక్షణ ఇవ్వడం శ్రీచైతన్య పాఠశాల యొక్క విశిష్టతను తెలియజేస్తున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఎ.జి. ఎం. జి వి రమణరావు, ఆర్. ఐ చసి, పాఠశాల ప్రిన్సిపల్ సాయికృష్ణ, హాస్టల్ ప్రిన్సిపల్ చందు, జాన్ గోవింద్, జోనల్ అకడమిక్ కో ఆర్డినేటర్ రవి, వైస్ ప్రిన్సిపాల్ మహేష్, ప్రైమరీ ఇంఛార్జ్ వాసవి, యోగా జోనల్ ఇంఛార్జ్ సాయి, జోనల్ పి.ఇటీ.పేపల్ ఇంఛార్జ్ సీతాంమిరెడ్డి, ఐ.కాన్ ఇంఛార్జ్ ములు, సిబాచ్ ఇంచార్ల బాలరాజు

## ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- మండల విద్యాధికారి ఎల్లయ్య**

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయని మండల విద్యాధికారి ఎల్లయ్య అన్నారు. కామారెడ్డి పట్టణంలో ప్రాఫిట్ షూ కంపెనీ




ఆధ్వర్యంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం చేశారు. బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన స్పందన, హనుమాన్ మందిర్ హై స్కూల్ కు చెందిన గణేష్ అత్యధిక మార్కులు సాధించినందుకు వీరికి శాలువాలు కప్పి మెమొంటోల్లు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ప్రాఫిట్ షూ కంపెనీ ఏరియా మేనేజర్ అంబాజీ, మేనేజర్ సతీష్, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, సంజయ్ కుమార్, విజన్ కళాశాల ప్రిన్సిపల్ నరేందర్, సిబ్బంది అనిల్ కుమార్, హర్షవర్ధన్, నరసింహులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళి

**సూర్య- బాన్సువాడ రూరల్**

తెలంగాణ జాతి పిత ప్రొపెసర్ జయశంకర్ వర్ధంతి శనివారం బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో పట్టణంలోని విగ్రహానికిఘననివాళులర్పించారు.



తెలంగాణ ఉద్యమ సమయంలో జయశంకర్ కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీయూఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ గుప్త, ఉపాధ్యక్షుడు బాబాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గంజివార్ చందు, భీమానాయక్, కృష్ణ, భాస్కర్ గౌడ్, దత్తు, గంగారాం, కాల్వ శ్యామ్, మారుతీ, వెంకటి, యోగి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర కారాగారం లో యోగా దినోత్సవం

**సూర్య ఇందూర్**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర కారాగారం, నిజామా బాదు నందు పర్యవేక్షణాధి కారి చింతల దశరదం ఆధ్వర్యంలో 11 వ "అంతర్జాతీయ యోగ దినోత్సవం "నిర్వహించడం



జరిగింది. కార్యక్రమ ములో అధికారులు, సిబ్బంది, మరియు ఆశ్రమవాసులతో యోగ కార్యక్ర మం ను యోగా మాస్టర్ A. జలందర్ గౌడ్ ప్రాథమిక పాటశాల నీలా ఉపాధ్యాయుడు చేయించి వారి మానసిక, శారీరక ఆరోగ్యం బాగా ఉండే ట్లు శిక్షణ ఇచ్చినారు. అంతేగాక శిక్ష అనుభవిస్తున్న వారి మనస్సు ద్యానం వైపు ఉండేటట్లుగా పిరమిడ్ స్పిర్చువాల్ సొసైటీ మూమెంట్ స్థాపకుడు బ్రహ్మరుషి సుబాష్ పత్రిజీ వారు ద్యానం అంటే శ్వాస మీద ద్యాస అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో మల్లు గౌడ్, Rtd., ప్రధానోపాద్యాయులు (76), P. రజితవాణి, వెంకటేష్, మహేష్ మరియు పతంజలి యోగా కేంద్రం తారపున సాయిలు జిల్లా ఇంచార్జి యోగా మాస్టర్స్ ప్రభాకర్ మరియు కిషన్ పాలుగొన్నారు. కేంద్ర కారాగార అధికారులు డాక్టర్.. దినేష్ గంగా గారు, సాయి సురేష్ బాబు, రాజశేఖర్ రెడ్డి, ఉపేందర్ జైలర్లు, అనిల్ కుమార్, మన్మథ రావు, డిప్యూటీ జైలర్లు, ఎం. అశోక్ కుమార్, నారాయణ ఎ.డి.జె. , గార్డింగ్ సిబ్బంది మరియు 550 మంది ఆశ్రమవాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## మత్స్యకారులకు వృత్తి నైపుణ్యం పరీక్ష

**సూర్యలింగంపేట్**



లింగంపేట మండలంలోని బోనాల గ్రామంలో శనివారం అర్హులైన 58 మంది మత్స్యకారులకు వృత్తి నైపుణ్యత పరీక్ష నిర్వహించారు.మత్స్య సహకార శాఖ అసిస్టెంట్ శ్రీనివాస్,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి,జిల్లా మత్స్య శాఖ సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ ఆధ్వర్యంలో మత్స్యకారులకు వల విసరడం, ఈత కొట్టడం వలలాగడం,మత్స్య సంఘం సభ్యుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి మాట్లాడుతూ నూతనంగా మత్స్య పారిశ్రామిక సంఘం ఏర్పాటు చేసుకునేందుకు పరీక్షలో పూర్తి నైపుణ్యత నిర్వహించాలని మత్స్యకారులకు సూచించారు.నూతన మత్స్య సంఘం ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల పథకాల పొందవచ్చని అన్నారు.మత్స్య సంఘం లో మెంబర్షిప్ అయ్యాక ప్రభుత్వం ఇచ్చే పథకాలు అచ్చే విధంగా చూస్తాన ని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బట్టు విట్టల్,జిల్లా డైరెక్టర్ బెస్త సాయిలు,మండల ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్,మత్స్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో చోరీ

**సూర్య -బాన్సువాడ రూరల్**

పట్టణంలోని కోటగల్లి దుర్గామాత ఆలయంలో బంగారు ఆభరణాలు చోరీకి గురి అయ్యాయి. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం,శనివారం ఉదయం ఆలయం



గర్భగుడి గేటు తాళాలు తీసి ఉండడం గమనించిన ఓ సభ్యుడు కమిటీ సభ్యులకు సమాచారం అందించాడు. కమిటీ సభ్యులు అందరూ వచ్చి పరిశీలించగా అమ్మవారి మెడలోని 23 గ్రాముల పుస్తెలతాడు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఆలయకమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు దర్యాప్తు చేపట్టారు.

## దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో ఘనంగా 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దేవనపల్లి పీఎస్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఎస్ఐ



గుండెల రాజు ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు చేసి సిబ్బందికి ఆరోగ్యం పట్ల మరియు యోగ మన జీవన విధానంలో భాగం కావాలని ప్రతి రోజు యోగాతో శారీరక మానసిక, ఆరోగ్యం సాధ్యమవుతుందని,యోగా సాధనతో జీవితం సమతుల్యమవుతుందని లక్ష్యసాధన కోసం కావాల్సిన ఏకాగ్రత యోగాతో వస్తుందని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా యోగాసనాలు చేసి సిబ్బందితో కూడా చేయించిన ఎస్ఐ రాజు.

## 26వ తేదిన నిర్వహించే కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గోనలని పిలుపునిచ్చారు

**సూర్య ఇందూర్**



నగరంలోని ఆరోగ్య రక్ష కేంద్రం నందు ఈ నెల 26వ తేదిన ఆరోగ్యరక్ష మరియు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో యోగా పై మరింత అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలను నిర్వహిం చటం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను నేడు ఆవిష్కరించారు అనంతరం ఆరోగ్యరక్ష నిర్వహుకురాలు డా.ఐశ్వర్య మాట్లాడుతూ యోగా సాధనతో మానసిక ,శారిరక సమస్యలను పూర్తిగా అధిగమించవచ్చన్నారు.మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఇందూరు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు మరియు సూజాత రెడ్డి, మద్ది గంగాధర్, డాన్స్ మాస్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డిలో శనివారం రోజున, ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి హాజరైన యోగా ట్రైనర్ ఎస్ నగేష్ , యోగ పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ, యోగ ద్వారా ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, అంతేగాక ఆరోగ్యకరమైన జీవన శైలిని ఏర్పరచుకోవచ్చుని, ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగను దినచర్యంలో భాగంగా అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె కిష్టయ్య ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, ఎన్ సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఏ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పి రాజ గంభీర్ రావు, డాక్టర్ జి చంద్రశేఖర్ గౌడ్, కళాశాల అధ్యాపకులు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది , ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ధ్రువపత్రాల కోసం విద్యార్థుల నిరీక్షణ

**సూర్య- బాన్సువాడ రూరల్**

బాన్సువాడ మండలంలో బీసీ, ఎస్టీ, ఎస్సీ విద్యార్థులు డిగ్రీ, ఇంటర్ చదువుల కోసం కులం, ఆదాయం సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకొని 20 రోజులు గడుస్తున్నా తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారని



సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్ పేర్కొన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. విద్యార్థులు ఉన్నత చదువుల కోసం దరఖాస్తు చేసుకుంటే సకాలంలో ధ్రువీకరణ పత్రాలు అందక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న వెంటనే ధ్రువీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## లిటిల్ స్కాలర్ పాఠశాల ను అభినందించిన జిల్లా చైర్మన్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ స్పెషల్ జడ్జ్ వి ఆర్ ఆర్ వరప్రసాద్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కామారెడ్డి ఆధ్వర్యంలో, కామారెడ్డి జిల్లా చైర్మన్ మరియు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తి డా. చి.వి.ఆర్.ఆర్. వరప్రసాద్ గారు లిటిల్ స్కాలర్స్ హై స్కూల్, కామారెడ్డిని సందర్శించారు.తెలంగాణలో లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ భారతదేశంలోనే మొట్టమొదటి స్కూల్ ఆధారిత రేడియో స్టేషన్ అయిన "లిటిల్ స్కాలర్స్ రేడియో" ను ప్రారంభి ంచినట్టు తెలుసుకుని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ వినూత్న ఆవిష్కరణ విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సమాచార నైపుణ్యాలు, సృజనాత్మకతను పెంపొందించేందు కు దోహద పడుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల్లో న్యాయపర మైన అవగాహన పెంపొందించడానికి, సమాజానికి ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహించబడిం ది. ఈ సందర్భంలో గౌ. న్యాయమూర్తి గారు స్కూల్ రేడియోలో నిర్వహించిన ప్రత్యేక పాడ్‌కాస్ట్ (Podcast) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ




పాడ్‌కాస్ట్ ద్వారా "డ్రగ్ దుర్వినియోగం – దాని దుష్పరిణామాలు" మరియు NALSA DAWN Scheme 2025 పై విద్యార్థులకు సవివరంగా వివరించారు. DAWN అంటే "Drugs Awareness and Wellness Navigation" అని, ఈ స్కీమ్ యువతలో మత్తు పదార్థాల వాడకంపై చట్టపరమైన అవగాహన పెంపొందించడం, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వినిపించే వేదికగా నిలుస్తోందని అన్నారు.తదుపరి, 10వ తరగతి విద్యార్థుల కోసం POCSO చట్టం (Protection of Children from Sexual Offences Act) మరియు ఇతర సంబంధిత చట్టాలపై న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. బాలలపై లైంగిక నేరాల నుండి రక్షణ కోసం చట్టం అందించే అవకాశాలు, విద్యార్థుల హక్కులు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంత అవసరం అనేది విద్యార్థులకు స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి టి. నాగరాణి గారు, స్కూల్ చైర్మన్ శ్రీ పున్న రాజేష్ గారు, డైరెక్టర్ శ్రీమతి అరుణ గారు, ప్రిన్సిపల్ శ్రీమతి స్వాతి ప్రియా గారు, ఉపాధ్యాయులు ప్రత్యుష గారు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి గారు, సిబ్బంది ఖాన్ గారు, సాయి ప్రణీత్ గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ గారు హృదయపూర్వకంగా ప్రశంసించి, పాఠశాల యాజమాన్యం మరియు టీమ్‌కు అభినందనలు తెలిపారు.

## యోగ సాధన - వృత్తిలో వచ్చే వత్తిడిని తగ్గిస్తుంది

**- యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనం సొంతం**

**-జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రపంచ పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రోజు కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్రఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే. నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మొదటగా సిబ్బందికి పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఈరోజు యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. అతి చిన్న వయసులోనే రోగాలకు గురవుతూ ప్రమాద పరిస్థితులు నెలకొంటున్న నేటి పరిస్థితుల్లో యోగా, సూర్య నమస్కారాలు, నడక వంటివి మన దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు.యోగ అనేది వయసుకు సంబంధం లేకుండా అందరూ చేసే ఒక సాధనమని పేర్కొంటూ, యోగా వల్ల, ఆసనాల వల్ల అనారోగ్య బారిన పడకుండా, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసులు రేయింబవళ్లు 24 గంటలు విధులను నిర్వర్తిస్తుంటారని వారికి యోగ ఎంతగానో తోడ్పాటు అందజేస్తుందని, ఆరోగ్యాన్ని కాపాడుతూ విధులను నిర్వర్తించాలని సూచించారు. యోగ ప్రాణాయామము ఆసనాలు వలన మానసిక, శరీరక విశ్రాంతి, ఉపశమనం లభించి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.గుండెకు, శరీరానికి, మనసుకు అన్నిటికీ యోగ ఉత్తమమైన మార్గమని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు పోలీస్టేషనలలో అధికారులు, సిబ్బంది యోగా దినోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. పోలీసు అధికారులు,సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకో వడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట, గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ అనారోగ్యం పాలుకాకుండా ఒత్తిడి వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు.

## 2,63,413 మంది రైతుల ఖాతాలలో
## రూ. 287.78 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**


**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద శనివారం వరకు జిల్లాలోని 2,63,413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం – 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు, 18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. శుక్రవారం 16958 మంది రైతుల ఖాతాలలో రూ. 45.25 కోట్ల నిధులు జమ అయ్యాయని తెలిపారు. తాజాగా శనివారం 8208 మంది రైతుల ఖాతాలలో రూ.27.97 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు. గడిచిన ఆరు రోజులలో వరుసగా జిల్లాలోని 2,63,413 మంది రైతుల ఖాతాలలో రూ. 287.78 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగంపేట్ మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు గుండా బాల్ కిషన్,ఎల్లమ్మ తాండ గ్రామ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆంటోనీ, లింగంపేట్ టౌన్ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు కడారి రమేష్, లింగంపేట్ ఐదవ వార్డ్ మాజీ నెంబర్ బేస్త సాయిలు,మాజీ 9 వ వార్డు మెంబర్ మంగలి రమేష్,మాజీ 14వ వార్డు మెంబర్ నాగయ్య, మెంగారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు రాకేష్ గౌడ్,రాజగౌడ్,తంత్రి గంగయ్య,పుట్ట బాల పోషయ్య,కమ్మరి విట్టల్,ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీలో చేరారన్నారు.వారికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చేయని అభివృద్ధి మదన్మోహన్ రావు ఎమ్మెల్యే అయిన 18 నెలల్లో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడంతో వారు చేసిన పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంజరి ఎల్లమయ్య,దూరిశెట్టి అశోక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కౌడ రవి, బైరయ్య,ఖాసిం తదితరులు ఉన్నారు.

## జీవన శైలిలో యోగా అవసరం

**- సబ్ కలెక్టర్ కిరణ్మయి**

**సూర్య- బాన్సువాడరూరల్**




జీవన శైలిలో యోగాను ఒక భాగం చేసుకున్నప్పుడుమనిషిఆరోగ్యవంతంగా జీవించగలుగుతారని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిఅన్నారు.యోగా అంతర్జాతీయ దినోత్సవం, దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా శనివారం బాన్సువాడ అంబేద్కర్ భవనంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సబ్ కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడారు. యోగాన్ని మన జీవితంలో ఒక భాగం చేసుకుంటే, పూర్తి ఆరోగ్యవంతంగా జీవించడానికి దోహదపడుతుందన్నారు. యోగాసనాలు వలన మానసిక ఆందోళన తగ్గడమే కాకుండా, శారీరకంగా దృఢంగా ఉంటామన్నారు. చిన్నారుల నుంచి, వయసు పైబడిన వారు కూడా నిత్యం యోగా చేయాలన్నారు. యోగాసనాలతో పలు రకాలరుగ్మతలు దూరమవుతాయన్నారు. నిత్యం యోగా కార్యక్రమాలతో ప్రజలను చైతన్య పరుస్తున్న యోగాచార్యులు వోట్లం శ్రీనివాస్ గౌడ్ను ను శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, జంగం గంగాధర్, పిట్ల శ్రీధర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య- నవీపేట్:**



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. శనివారం బిజెపి ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. అలాగే మండలంలో గల నవీపేట్, నాళేశ్వర్, నాగేపూర్, కోస్లి, మోకన్ పల్లి ,జన్నెపల్లి, అభంగపట్నం, లింగాపూర్ గ్రామాలలో గల పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ. అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటామని, భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారని. ఈ తీర్మానానికి ఐరాస ప్రతినిధులు మద్దతు పలికారని తెలిపారు. యోగ రోజు వారి జీవితంలో భాగం కావాలని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, యోగ చేయడం వల్ల ఒత్తిడి తగ్గడమే కాకుండా శరీరం దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బండారి రాజశేఖర్. మండల ఉపాధ్యక్షుడు వెంకట్, ఆనంద్, సందీప్, గోపాల్, నరేష్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక

**సూర్య రెంజల్**



ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రెంజల్ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల సంఘం కమిషనర్ కాట్రోత్ మున్ని నాయక్ తెలిపారు. మండలంలోని వీరన్న గుట్ట తండా సేవాలాల్ మహారాజ్ మందిరంలో మండల నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షుడిగా జాదవ్ గణేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బాబు నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఉపాధ్యక్షులను, కోశాధికారులను ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రకాష్ నాయక్, మాలోత్ విజయ నాయక్, దేవ సోత్ మోహన్ నాయక్, జాదవ్ దేవి నాయక్ ,అశోక్ నాయక్, గోపి నాయక్ ,రాథోడ్ శ్రీకాంత్ నాయక్, జరపల నరేష్ నాయక్ ,రమేష్ నాయక్, రాథోడ్ శంకర్ నాయక్, జాదవ్ కిషన్ నాయక్ వీరందరినీ కమిటీ సభ్యులుగా ఎన్నుకొని, రెంజల్ మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కమిటీ సభ్యులకు అధ్యక్షులకు నియామకత నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం జిల్లా, డివిజన్ నాయకులు తారచంద్ నాయక్, దేగవత్ దూప్ సింగ్ నాయక్ ,జాదవ్ ప్రవీణ్ నాయక్, విఠల్ నాయక్ మరియు తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# సిద్ధార్థ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య, నాగిరెడ్డి పేట్**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో యోగ దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకులు కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, బిజెపి నాయకులతో వివిధ రకాల యోగాసనాలు చేయించి, యోగ చేయడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ..యోగా మానసిక బలం తోపాటు శారీరక బలాన్ని పెంచుతుందని తెలిపారు.



యోగా మనషి ఏకాగ్రత, స్వీయ నియంత్రణను మెరుగుపరుస్తుందన్నారు. ప్రతి రోజు యోగా చేయటం వలన రోగనిరోధక శక్తిని పెంచి, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి మనస్సుకు విశ్రాంతినిస్తాయని నిత్యం యోగా చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు. మనతోపాటు మన పిల్లలకు సైతం యోగాను నేర్పించాలని సూచించారు. అంతర్జాతీయంగా యోగాకు ప్రాముఖ్యతను తీసుకువచ్చిన వ్యక్తి దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మండ్లు, మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్, నాయకులు రాజు, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు కృష్ణ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజు, సిద్ది రాములు, బూత్ అధ్యక్షులు రాజు, గోపాల్, అనిల్ రెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు వృత్తి నైపుణ్యం పరీక్ష

**సూర్య,లింగంపేట్**



లింగంపేట మండలంలోని బోనాల గ్రామంలో శనివారం అర్హులైన 58 మంది మత్స్యకారులకు వృత్తి నైపుణ్యత పరీక్ష నిర్వహించారు.మత్స్య సహకార శాఖ అసిస్టెంట్ శ్రీనివాస్,జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి,జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ ఆధ్వర్యంలో మత్స్యకారులకు వల విసరడం, ఈత కొట్టడం వలలాగడం,మత్స్య సంఘం సభ్యుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి మాట్లాడుతూ నూతనంగా మత్స్య పారిశ్రామిక సంఘం ఏర్పాటు చేసుకునేందుకు పరీక్షలో పూర్తి నైపుణ్యత నిర్వహించాలని మత్స్య కారులకు సూచించారు.నూతన మత్స్య సంఘం ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల పథకాల పొందవచ్చని అన్నారు. మత్స్య సంఘంలో మెంబర్షిప్ అయ్యాక ప్రభుత్వం ఇచ్చే పథకాలు అచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్,జిల్లా డైరెక్టర్ బెస్త సాయిలు, మండల ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్, మత్స్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలను తీసుకుంటే జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయి

**సూర్య రెంజల్**




మత్తు పదార్థాలను తీసుకుంటే జీవితాలను చిన్నభిన్నం చేస్తాయని ఎస్సై చంద్రమోహన్ సూచించారు. శనివారం రెంజల్ మండలంలోని నీలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదకద్రవ్యాల నిర్మూలనకై అవగాహన ర్యాలీ మరియు సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ... విద్యార్థులు, యువతి,యువకులు మత్తు పదార్థాలకు బానిసలు అయితే వారి జీవితాలు చిన్నభిన్నం చేసి, ప్రమాదాలకు గురిచేస్తాయన్నారు. డ్రగ్స్, మద్యపానం, ధూమపానం, గంజాయి లాంటివికి బానిసలు అయితే వారి జీవితాలు నాశనం అవుతాయన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి, సమాజంలో గుర్తింపు లేకుండా బతుకు ఆగమవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా

**సూర్య-బాన్సువాడ రూరల్**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకునిబాన్సువాడ పట్టణంలోని పలుపాఠశాలల్లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవంఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించడంతో పాటు పలు రకాలయోగాసనాలువారితో వేయించారు. ఈసందర్భంగా వాసవి హైస్కూల్ ప్రాంగణంలో ఉపాధ్యాయులు విద్యార్థులచే పలు రకాల యోగాసనాలు వేయించారు .జీవితంలో యోగా వల్ల కలిగే ప్రయో జనాల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యోగ తో ఆరోగ్యమె మహాభాగ్యం

**- యోగా గురువు నాగరాజు గౌడ్**

**సూర్య ఎల్లారెడ్డి**




ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగ గురువు నాగరాజ్ గౌడ్ తెలిపారు.శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని , ఎల్లారెడ్డి పట్టణంలోని బాలాగౌడ్ ఫంక్షన్ హాల్లో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రవీంద్రమోహన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, అగ్నిమాపక అధికారి వినోద్ కుమార్ హాజరయ్యారు.. అనంతరం యోగ గురువు నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. మానసిక, శారీరక, దృష్టి సామార్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసం అవసరమని అన్నారు. అష్టాంగ యోగ మార్గాలను ప్రతి వ్యక్తి సాధన చేయాలని అన్నారు.యోగా దినచర్యలో ఒక భాగం కావాలని అన్నారు. యోగా ని ఆచరించడం వల్ల వ్యక్తితో పాటు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మర్రి బాలకిషన్, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్ ,, కుశలకంటి శంకర్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, ధూపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల చేత యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ ఆసనాలను వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. దూపల్లి పాఠశాలలో ఆర్య సమాజ్ కు చెందిన శాంతకుమారి,శారద,హారిక, ద్వారా విద్యార్థులకు యోగ శిక్షణ పై క్లాసులు నిర్వహించి తెలియజేశారు. మానవ జీవితంలో యోగ ఎంతో ప్రాముఖ్యత ఉందని, నిత్యం యోగ చేసినట్లయితే రోగాల బారిన పడకుండా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫిరోజ్ హైదర్, శ్యామల, వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఆయ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కబ్జా భూమిని పరిశీలించిన తాహసిల్దార్

**సూర్య రెంజల్**



మండలంలోని నీలా క్యాంప్ గ్రామంలో గల స్మశాన వాటిక భూమిని కబ్జా చేసిన స్థలాన్ని తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ పరిశీలించారు. శనివారం నీలా క్యాంప్ చివర్లో గల సర్వేనెంబర్ 586 ఎన్ఎస్ఎఫ్ భూమి స్మశాన వాటిక కొరకు వాడుతున్నటువంటి భూమిలో కొందరు వ్యక్తులు కబ్జా చేసి భూమిని దున్ని వేయడం జరిగిన దానిపై తాహసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి వెళ్లి తాహసిల్దార్ పరిశీలించి, స్మశాన వాటికకు సంబంధించిన భూమిని దుండగులు కబ్జా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్, జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, గ్రామస్తులు రమేష్, దాసు, రవి తదితరులు ఉన్నారు.

# మనసు ప్రశాంతత కొరకు యోగ తప్పనిసరి

**సూర్య,బీర్కూర్.**



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని బీర్కూరు మండల కేంద్రంలోని సన్ వే పాఠశాలలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఉదయం లేచి యోగ తప్పనిసరిగా మన దిన చర్యలో భాగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు యోగ చేయడం వలన మనసు ప్రశాంతత తో పాటు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నాగ పరమేశ్వర్ ,ఉపాధ్యాయులు హనుమంతరావు, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి లో, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి శనివారం రోజున కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణి

**సూర్య బాల్కొండ**




బాల్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కొ-ఆపరేటివ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి సహకారంతో సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంజూరు చేయించడం జరిగింది ఇట్టి చెక్కును బాల్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో అందించడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొ-ఆపరేటివ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి కి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదములు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్,మండల యూత్ అధ్యక్షులు అరవింద్, మైనారిటీ మండల అధ్యక్షులు జావీద్, యూత్ జనరల్ సెక్రటరీ తేజ, యూనిస్, సంతోష్ గౌడ్, సతీష్,దయాకర్, హరికృష్ణ, మజర్, గోపు ఆశన్న, నిజ్జు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగ డే

**సూర్య మాక్లూర్**




అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం మాక్లూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,మహాత్మ జ్యోతిభాపులే కళా శాలలో,కేజీబీవీ పాఠశాలలో యోగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు యోగాసనాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ వరలక్ష్మి,మహాత్మ జ్యోతిభాపులే ప్రిన్సిపాల్ స్వప్న,కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి,యోగ శిక్షకులు బాలరాజు,భారతి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో యోగా దినోత్సవం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రామోజీరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో కఠినమైన పరిస్థితులు ఎదురవుతాయని ఆ పరిస్థితులను అధిగమించాలంటే శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా దృఢంగా



ఉండాలని అన్నారు. అందుకు యోగా చేయడం మంచి మార్గమని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను దినచర్యగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత కొన్ని యోగ ఆసనాలు వేయించి ఉత్తేజపరిచారు. ఈ మధ్యకాలంలో నిర్వహించిన యోగా పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థిని స్పైత్రిక రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభకనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థిని, అలాగే కోచ్ గంగాధర్ ను సన్మానించారు. కార్యక్రమ ంలో పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యానికి మేలు

### -బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు క్రాంతి

**సూర్య,లింగంపేట్**



మానవ ఆరోగ్యానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని అంతర్జాతీయ దినోత్సవం బాలుర ఉన్నత పాఠశాలలో యోగ డేలో పాల్గొని యోగాసనాలు వేశారు. అంతర్జాతీయ దినోత్సవం గా ప్రపంచ దేశాలు 100 దేశాల్లో ఈ యొక్క యోగ డే ను సెలబ్రేట్ చేస్తున్నారని అన్నారు. యోగ చేయడం వల్ల ఆరోగ్యం ఆలోచనలు సత్ప్రవర్తన కలిగి విధంగా వ్యక్తిని మారుస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా యోగాతో మానవుని ఆయుష్ పెంచుతుందని ఆరోగ్యానికి ఎంతో సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జక్షాన్ని దత్తు రాములు,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆంద్యాల ఉదయ్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజారాం బాలయ్య, మండల కిసాన్ సాంగ్ అధ్యక్షుడు చేపూరి పోశెట్టి, మండల ప్రధాన కార్యదర్శి మార్గం సుభాష్,మండల కోశాధికారి చేపురి వంశీ,బిజెపి నాయకులు నవీన్ కుమార్, కోల అల్లూరి, లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు తిరుమల నరేష్,భూత అధ్యక్షుడు బొల్లు గణేష్, యోగ కోచ్ రాజారాం రంజిత్,పెద్ది శివయ్య,బర్ల చందు,ప్రభు లింగం,కొత్త దుర్గయ్య, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి దశ నుండే చిన్నారులకు శుభ్రత నేర్పాలి

**సూర్య- బిక్కనూర్**



అంగన్వాడి దశ నుండే చిన్నారులకు శుభ్రత నేర్పించాలని, మండల వైద్యురాలు హేమీమా చెప్పారు. శనివారం చిన్నారులకు చేతులు శుభ్రంపై మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో, అంగన్వాడీ కేంద్రాలలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు చేతులు కడిగే విధానాన్ని దశలవారీగా చూపిస్తూ అవగాహన కల్పించారు. అనారోగ్య సమస్యలు తలెత్తకుండా విద్యార్థులు శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, వైద్యులు దివ్య, పూజ, ప్రశాంత్, ఏఎన్ఎంలు హేమలత, మంజుల, శ్యామల, ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**సూర్య- బిక్కనూర్**



రానున్న ఎంపిటిసి, జెడ్ పి టి సి,సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి సూచించారు. శనివారం పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు తాటి పాముల విజయ్ గౌడ్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. బద్దం ఇంద్రకరణ్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిరోజు యోగా వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు

**సూర్య- బిక్కనూర్**



ప్రతిరోజు యోగా చేయడం వల్ల విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత చెప్పారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు యోగా శిక్షకులచే యోగాసనాలు నేర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హాస్టల్ ఆవరణలో ప్రతి రోజు ఉదయం యోగాసనాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు

## పోలీస్ స్టేషన్ ఆవరణలో యోగా దినోత్సవం

**సూర్య- బిక్కనూర్**



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది యోగా సాధనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసు సిబ్బందికి ప్రతిరోజు యోగ ఎంతో అవసరమని, పోలీస్ ఉద్యోగరీత్యా నిత్యం బిజీగా గడిపే సిబ్బంది యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యల నుండి బయట పడతారని, అలాగే ప్రతిరోజు ఉల్లాసం గా ఉండి ఉత్సాహంగా పనిచేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జిజిహెచ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం పాల్గొన్న జిజిహెచ్ సూపర్డెంట్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




అంత్యర్జాతీయ యోగ దినోత్సవము గవర్నమెంట్ జనరల్ హిస్పాటలో జరిపించబడింది. సూపరింటెండెంట్ డాక్టర్ ఫారిదా బే గం ఆయుష్ మెడికల్ ఆఫీసర్ దేవయ్య , డిప్యూటీ సువరింటెబడెంట్ డాక్టిర్ వెంకట్ గారు, హాస్పటల్ డాక్టర్స్ , నర్సంగ్ సూపరింటెండెంట్ మేడం,. , నర్సంగ్ ఆఫీసర్స్ మరియు ఇతర హిస్పిట్సల్ సిబ్బంది పాల్గొన్నారు. యోగ యొక్క ఊయోగాలు , ఆహారం , వ్యాయామం, విటమన్ D3 యొక్క ఇంపార్టెన్స్ గురించి వివరించారు. రోజు యోగ చేయడంవాళ్ళ లాభాలు ఉన్నాయని వివరించారు . హాస్పటల్ లో వారములో రెండు రోజులు యోగ చేయవాసిందిగా సిబ్బంది కోరారు . మన ఆరోగ్యం మన చేతిలో ఉందని వివరించారు.

## మాజీ సర్పంచ్ భర్తను పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య ఏర్గట్ల**



ఏర్గట్ల జూన్ 21 నిజామాబాద్ జిల్లాఏర్గట్ల మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ పిట్ల మీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించి నందున మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిట్ల నరేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పూర్ణన ందం,మాజీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జక్కనిమధు సూదన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో పార్ట్ టైం లెక్చరర్ మృతి

**సూర్య- బాన్సువాడ / నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం లెక్చరర్ స్వప్న(34) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మోర్తాడ్ మండలం గాండ్లపేట గ్రామానికి చెందిన స్వప్న మూడు సంవత్సరాలుగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో కెమిస్ట్రీ పార్ట్ టైం లెక్చరర్ గా విధులు నిర్వహిస్తోంది. శుక్రవారం ఉదయం కోదాడ లోటెట్ఎగ్జామ్ రాసివచ్చి రాత్రి నైట్ డ్యూటీ చేసింది. రాత్రి పిల్లలతో కలిసి పడుకున్న ఆమె ఉదయం లేవలేకపోవడంతో విద్యార్థినులు ప్రిన్సిపల్ కు సమాచారం ఇచ్చారు. బాన్సువాడ ఆస్పత్రికి తరలించగా నాలుగుగంటల ముందే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## తనువు మనస్సు ఆత్మను ఏకం చేసేది యోగ

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ నిజామాబాదు,పతంజలి వారు వేరువేరుగా శ్రీరామ గార్డెన్ మరియు మున్నూరు కాపు కల్యాణ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవం 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రతి కుటుంబం రోజువారీ దినచర్యలో యోగాను జోడించుకోవాలని పిలుపునిచ్చారు. తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే సాధనమే యోగ అన్నారు యోగ మన ప్రాచీన సాంప్రదాయం నుండి వచ్చిన ఒక అమూల్యమైన బహుమతిని నేటి తరానికి అందించాలని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 2111సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా దేశమంతా యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాలలో భారీ యోగ ప్రదర్శన లు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ఆరోగ్య భద్రతా విషయంలో ప్రాచీనమైన యోగను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు. 2014 మన భారత ప్రధాన మంత్రి మోడీ కృషి ఫలితంగా ఐక్యరాజ్యసమితి జూన్ 21 అంతర్జా తీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందన్నారు. 2015 న్యూఢిల్లీ లో మొట్ట మొదటిసారిగా జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకొని రెండు గిన్నిస్ ప్రపంచ రికార్డులు సాధించిన విషయాన్నీ గుర్తు చేసారు. యోగా యొక్క మూలకర్త మరియు సృష్టికర్తగా ఆ పరమశివున్ని చెప్పవొచ్చని మునులు, ఋషులు కాలం నుండి దాదాపు 5 వేల సంవత్సరాలనుండి యోగ అనేది మన దేశంలో ఆచరిస్తూ వస్తున్నాం అన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల దగ్గర నుండి పండు ముసలి వరకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడానికి యోగ ఒక సాధనంగా ఉపయోగపడుతుందన్నారు. యోగా సాధనతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యాన్ని పొందవచ్చని ఒత్తిడి ఆందోళన మరియు నిద్రలేమి వంటి సమస్యలను తగ్గించడంలో యోగ అద్భుతంగా సహాయపడుతుందన్నారు. సీనియర్ సిటిజన్లు, మధుమేహ రోగులు, గర్భిణీ స్త్రీలు, మారకద్రవ్యలకు బానిసలైన వారు బయట పడటానికి చికిత్స తీసుకుంటున్న వ్యక్తులకు యోగ ఒక వరంలా పనిచేస్తుందన్నారు. ఇందూర్ జిల్లాను కూడా యోగ ప్రదర్శనలో మొదటి స్థానంలో రికార్డ్ సాధించే విదంగా అందరం కృషి చేయాలనీ సూచించారు. అనంతరం పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మినారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా పలువులు ప్రముఖులతో కలిసి యోగ ఆసనాలు వేయడం జరిగింది.



# కలిసికట్టుగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక పంచముఖిహను మాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ కమిటీ పదవి ప్రమాణస్వీకారమ హెూత్సవ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ నూతన చైర్మన్ వైద్య కిషన్ రావు తో పాటు పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ గారి సమక్షంలో శనివారం ప్రమాణ స్వీకారం చేయించారు.పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా వైద్య కిషన్ రావు. డైరెక్టర్లుగా. కొత్త భీమరాజ్. దాసోజు శ్రీనివాస్ రెడ్డి గంగమని. గజవాడ శంకరయ్య .గార్లతో ప్రమాణ స్వీకారం



చేయించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ పంచముఖి హనుమాన్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం చాలా పురాతన మైనది. మరియు మహిమలు గలదని అన్నారు.నాకు ఆలయఅభివృద్ధి చేసేఅవకాశంకల్పించిన స్వామి వారుఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామివారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈ అవకాశం మీకు దొరకడం చాలా గొప్ప విషయమని స్వామి వారి కరుణతోనే మీకు ఈపదవులువచ్చాయని దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కోరికలు కోరుకున్న వారికి కోరికలునెరవేరుతాయని ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు పల్లె రాజు మండల అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి, యువజన సంఘం నాయకులు ఐరన్ సందీప్ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ ఇతర కాంగ్రెస్ ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా ను పురస్కరించుకుని పలువురీనీ సన్మానించిన యోగ గురుజి నాగరాజు గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**

అంతర్జాతీయ యోగా అంటే ఇన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక బాల ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన యోగ కు వచ్చిన ప్రముఖులను యోగా గురించి నాగరాజ్ గౌడ్ తో యోగ సభ్యులు ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ రవీంద్ర మోహన్ కు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ను యోగ గురించి నాగరాజుగౌడ్ తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, డాక్టర్ రవీంద్ర మోహన్,లు మాట్లాడారు వారు మాట్లాడుతూ పలువురు అధికారులను శాలువాలతో సన్మానించి ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు యోగ తో అనా



అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు అని తెలిపారు మన ప్రాచీన యోగాకు ఇతర దేశాలలో చాలా విలువ ఉన్నదని వారు అన్నారు యోగాతో అనేక లాభాలు ఉన్నాయని ఆ లాభాలను ప్రతి ఒక్కరు యోగాతో ఆస్వాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు అనంతరం క్రమం తప్పకుండా వచ్చే యోగా సభ్యులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ మరియు రవీందర్ డాక్టర్ రవీంద్ర మోహన్ చేతుల మీదుగా బహుమతు లను అందజేశారు అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాటు చేస్తున్నామని పిలవగానే వచ్చినందుకు చాలా సంతోషకరం గా ఉందని యోగా గురించి నాగరాజు గౌడ్ మరియు యోగ సభ్యులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మారుతి రావు గుప్తా, విశ్రాంత ఉపాధ్యాయుడు నర్సింగ్ రావు, అడ్వకేట్ నామ శ్రీకాంత్,అగ్నిమాపక అధికారి వినోద్ కుమార్,యోగ సభ్యులు, రవీందర్, మూడ దుర్గయ్య, మూడ విట్టల్, జై సింగ్, ఘోష్కే బాల కిషన్, తో పాటు యోగ మహిళ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు .

## మానకొండూరుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు

### -కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గండికోట సురేష్

**సూర్య కరీంనగర్**

మనకొండూరు నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను మానకొండూరు నియోజకవర్గానికి తీసుకు రావడానికి కృషిచేసిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకి నియోజకవర్గ ప్రజలు, నాయకుల తరుపున కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గండికోట సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ప్రభుత్వం యువత ఆధునిక నైపుణ్య శిక్షణ అందించనుంది, తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశాలు పెరుగుతాయని ఆనందం వ్యక్తం చేశారు.



## చింతకుంట ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకుంటలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో నేతాజీ స్కౌటు ట్రూప్ విద్యార్థులు పాఠశాల విద్యార్థులందరితో యోగా చేయించడం జరిగింది.




పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి మాట్లాడుతూ యోగా వలన విద్యార్థులలో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం జరుగుతుందని...ఏకాగ్రత పెరిగి మానసిక ఒత్తిడి తగ్గుతుందని.. తద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి,ఏకాగ్రత పెరిగి పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించి విద్యలో చక్కగా రాణిస్తారని...విద్యార్థులంతా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ధ్యానం, యోగాసనాలు వేయాలని" సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆండాలు,కవిత,రజిత, సదయ్య,వినోద్,లక్ష్మీ రాజ్యం,శ్రీనివాస్,ఇషాక్,కుమార్,అనిల్,శ్రీహర్ష,రవీందర్,సంతోష్,మహేందర్ రావు,చంద్రశేఖర్,స్వర్ణలత,ప్రతిభా రాణి,అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**సూర్య, చొప్పదండి**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చొప్పదండి పట్ట ణంలో ఆధ్యాత్మిక,సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక వివేకానంద విగ్రహం నుండి ర్యాలీగా మొదలై అయ్యప్ప గుడి వరకు నిర్వహించారు.తిరిగి చొప్పదండి జడ్పీ.హెచ్.ఎస్ స్కూల్ గ్రౌండ్ వరకు నిర్వహించిన అనంతరం గ్రౌండ్ లో పట్టణ ప్రజలు అందరు కలిసి యోగా ఆసనాలు వేసి, యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



**సూర్య, వీణవంక**

కమలాపూర్ మండలం గుండెడు క్వారీ ఘటనలో శుక్రవారం రాత్రి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హన్మకొండ పోలీసులు అరెస్టు చేయడంతో ముందస్తుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీణవంక మండలంలోని మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య, మ్రి స్వామి, సుధాకర్, సంపత్ రెడ్డి తో పాటు తదితరులను వీణవంక ఎస్ఐ ఎ. తిరుపతి శనివారం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా తరగతులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అందరికీ ఆరోగ్యం అందుకు యోగా ఎంతో ప్రభావితం చేస్తుంది అందులో యోగా దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల కన్నాపూర్ తండా లింగంపేట్ మండల విద్యార్థులకు యోగ మరియు మెడిటేషన్ చేయిస్తున్న పాఠశాల హెడ్ మాస్టర్ దువ్వల హరిప్రసాద్ మరియు స్కూల్ అసిస్టెంట్ గీతాంజలి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులందరూ పాల్గొన్నారు.



## వికాస తరంగణి ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

వికాస తరంగణి ప్రజ్ఞ వికాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ మహాత్మ జ్యోతిరావు పూలే సర్కస్ గ్రౌండ్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనాలతో శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో వికాస్ తరంగణి, ప్రజ్ఞా వికాస్ అనుబంధ సంఘాల బాధ్యులు మరియు పాఠశాలల కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.యోగ మాస్టర్ భాస్కర్ యోగాసనలు చెపించిన విధం అందరికి ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు,జోనల్ అధ్యక్షులు గౌతమ్ రావు,సెక్రటరీ యాద కిషన్,కోశాధికారి సిరికొండ వెంకటేశం,రవీందర్ రావు,ప్రభాకర్ రావు,కర్ణాకర్ రావు,జగన్నత రావు,ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్వర్ రావు,వంశిధర్ రావు,ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షులు పచ్చునూరి సురేందర్,CVM చాట్ల శ్రీధర్,శాన్వి విద్యాసంస్థల అధినేత మునిందర్,SR జోనల్ ఇంచార్జి తిరుపతి,శ్రీనివాస్ గౌడ్,నగర సెక్రటరీ శ్రీకాంత్, గిరిబాబు, రాజయ్య, చంద్రమోహన్,రాజేందర్ పాల్గొన్నారు.




## సీఎం సహాయనిధి చెక్కులను అందజేత

**సూర్య కరీంనగర్**

పలు ఆరోగ్య సమస్యల విషయమై చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం కొరకు పలువురు సీఎం సహాయ నిధిని ఆశ్రయించగా వారికి పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ సహకారంతో అర్జీ చేయగా.సీఎం రేవంత్ రెడ్డి నుండి మంజూరుకాగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్ నేరుగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.



## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**




వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామములోని ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో అదే గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి సంధ్యా రాణి, ప్రధానోపాధ్యాయురాలు నివేదిత, యోగా ఇన్స్పెక్టర్ శ్రీలత, యోగా మాస్టర్ దేవునూరి శ్రీనివాస్, పంచాయితి కార్యదర్శి, బిజెపి నేత తిప్పని సమ్మయ్య, గీత కార్మిక నేత తిప్పని సదయ్య, రాజేష్, అంగన్ వాడి టీచర్స్, ఆశా వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.